ప్రజాశక్తి
బుధవారం 17 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :గిడ్డంగి వీధి ప్రాంతంలో డ్రైన్ కాలువలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను, దుకాణాలను కమిషనర్ నందన్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 16 వ డివిజన్ జగదీష్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. డ్రైన్ కాలువలు పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని శానిటేషన్ అధి కారులను ఆదేశించారు. చిల్డ్రన్ పార్క్ ప్రాంతంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకా ణాలు, నిర్మాణాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికా రులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం 8వ డివిజన్ బాలభవన్ పార్కు, రేబాల వారి వీధి పార్కు, 9 వ డివిజన్ ఇంగ్లాతోట పార్కు, 14 వ డివిజన్ ఎమ్.ఎస్. ఎమ్ పార్కు, 16 వ డివిజన్ జగదీష్ నగర్ పార్కులను కమిషనర్ సందర్శించారు.

ఆర్‌టిఒ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు: నిబంధనలు అతిక్రమించి ఇష్టానుసారంగా నడుపు తున్న ప్రయివేటు బస్సుల నిర్వాహకులపై చర్యలు తీసు కోవాలంటూ ఇందుకూరుపేట మండలం ఆటో కార్మిక సంఘం కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని రవాణా శాఖ కార్యాలయం ఎదుట ఇందుకూరుపేట మండల ఆటో కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌టిఒ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సురేష్, మారుబోయిన రాజా, ఇందుకూరుపేట మండల ఆటో యూనియన్ కార్యదర్శి దయాసాగర్‌లు మాట్లాడుతూ ఇందుకూరు పేట, జే జే పేట, పల్లిపాడు గ్రామాల నుండి దాదాపుగా 400 ఆటోలు తిరుగు తున్నాయన్నారు. గతంలో సిటీ బస్సులు టైమింగ్ సార్టింగ్ , ముగింపు పాయింట్ గురించి చర్చలు నిర్వహించగా ప్రభుత్వ నియమనిబంధనల మేరకు నడుస్తున్నా యన్నారు. ఇటీవల మరో 7 బస్సులు ఈ మార్గంలో నడుస్తున్నాయని, ఎన్నికల వాగ్దానం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుల జీవనం పూర్తిగా దెబ్బతిన్నా యన్నారు. రవాణా శాఖ అధి కారులు ఆటో కార్మికుల సమస్య లపట్ల సానుకూలంగా స్పందించి ప్రైవేట్ బస్సుల యజమానులతో మాట్లాడి రవాణా శాఖ నుంచి అనుమతులు పొందిన మార్గంలోనే బస్సులను తిప్పే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీస ఎకోవాలన్నారు. ఇందుకూ రుపేట ఆటో యూనియన్ సభ్యులు శీను, వెంకయ్య, కిష్టయ్య, రామారావు, రాము,లోకేష్, డీజే మల్లి పాల్గొన్నారు.

ఆర్‌టిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణం కాళిదాసు వారి వీధికి చెందిన నాగసూరి లక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.మంగళవారం చల్లా కుటుంబ సభ్యులు రూ.5 వేలు, చల్లా రాగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేలు, టీడీపీ నాయకుడు గుమ్మా శివ రూ.2 వేలు అందజేయగా మొత్తం రూ.12 వేలు టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు చేతుల మీదుగా బాధితురాలకు అందజేశారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్‌తో బాధప డుతున్న మహిళకు పార్టీ తరపున ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. చల్లా మురళీకష్ణ యాదవ్, చిన్న అల్లురయ్య, దాసరి సుబ్బరా యుడు, ఫణి కుమారు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ఆటో కార్మిక సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

రవాణా రంగం కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల నెల 18న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా సభ్యులు కె.సురేష్, జిల్లా ఆటో కార్మిక సంఘం కార్యదర్శులు మారుబోయిన రాజాలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆటో, క్యాబ్ డ్రైవర్లను నమ్మించి మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రవాణా రంగం కార్మికులకు, ప్రజలకు రకరకాల వాగ్దానాలు చేసిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే ఎన్నికల్లో యువగళం పాదయాత్రలు చేసే సమయంలో రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు రూ.15 వేలు అందిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారన్నారు. కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం అమలు చేయడం వల్ల రవాణా రంగాన్ని నమ్ముకొని రాష్ట్రంలో జీవనం సాగిస్తున్న 15 లక్షల మంది కార్మికులు జీవనోపాధి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాల్సిన అవసరముందన్నారు. అనంతరం ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్క ఆటో,క్యాబ్ డ్రైవర్లలందరికీ సంవత్సరానికి 15,000 ఆర్థిక సహాయం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మాట మార్చి ఆటో యజమానులకు మాత్రమే వాహన మిత్ర పథకం అమలు చేయడం సరికాదన్నారు. ఆటో యజమానులతో పాటు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కి వాహన మిత్ర అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కరెంటు చార్జీలు ఆటో స్పేర్ పార్ట్స్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఆటో క్యాబ్,డ్రైవర్లకు సంవత్సరానికి 30,వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. ఆటో కార్మిక సంఘం కమిటీ సభ్యులు రవీంద్ర, నివాస్,జహీర్, లక్ష్మీపతి, పెంచలయ్య, రాదయ్య, హరి దయాసాగర్, ప్రసన్న, గౌరయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆటో కార్మిక సంఘం నాయకులు

ముగిసిన కలెక్టర్ల కాన్ఫరెన్స్

కలెక్టర్, ఎస్‌పి హాజరు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర రాజధానిలో రెండు రోజులపాటు జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ మంగళవారం సాయంత్రంతో ముగిశాయి. రెండు రోజుల సమా వేశాల్లో కలెక్టర్ విమాన్శు శుక్లా, పాల్గొనగా, మంగళవారం ఎస్‌పి అజితా వేజెండ్ల పాల్గొ న్నారు. రాష్ట్రంలో సుపరిపాలన, బంగారు కుటుంబం తోపాటు అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిసింది.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి

వ్యాధుల నివారణకు సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు

కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తీసుకొనవలచిన ముందస్తు చర్యలపై దష్టి సారించాలని మలేరియా విభాగం సిబ్బందికి డిఎంఅ ఇ.హుస్సేనమ్మ సూచనలు చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్లతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ ,చికెన్ గునియా మలేరియా పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాల్లో తీసుకొనవలసిన నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు ,జిల్లా లోని సబ్ యూనిట్ ఆఫీసర్లు డిఎంఅ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సస్పెన్షన్

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : వీధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా సచివాలయ వార్డు కార్యదర్శి సి.హెచ్ శివకుమార్, టి.పి.బి.వో (ఇన్చార్జ్) కె. వెంకటేష్ లను సస్పెండ్ చేస్తూ కార్పొరేషన్ కమిషనర్ నందన్ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. కనకమహాల్ కూడలి సి.ఎం.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా చేపడుతున్న అనధికార నిర్మాణం వ్యవహారంలో వారిరువురికి షోకాజు నోటీసులు జారీ చేసి, వారి నుంచి సంతప్తికర సమాధానం రాని కారణంతో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు నివేదిక మేరకు కమిషనర్ సస్పెన్షన్ విధించారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఉలవపాడు : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపు తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఉలవపాడు మండలంలో మంగళవారం ఉదయం చాకిచర్ల, పెదప ట్టపుపాలెం గ్రామాల్లో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయ డంతో పాటు, పెదపట్ట పుపాలెంలో నూత నంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. భాగంగా చాకిచర్ల గ్రామానికి చెందిన 35 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, పాత, కొత్త నాయకులు కలిసి పార్టీ అభివద్ధికి కషి చేయాలని పిలుపునిచ్చారు. తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, తూపిలి రమేష్, పార్టీ నాయకులు సుదర్శి శీను, ఎండేటి శ్రీను, మిరియం భాస్కర్, సాంబయ్య వెంకటేశ్వర్లు, తాటితోట రవి, పున్నేపల్లి రవి, తోట కోటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, మిరియం వెంకటేశ్వర్లు, తోట భాగ్యం, ఆవుల వాసు ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

ఆర్‌ఐఒకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వాతావరణం అనేక వృక్షాలు, పుష్పాలతో హరిత వర్ణ శోభితమై మిక్కిలి మనోహరంగా ఉందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆర్ ఐ ఓ. పి .వరప్రసాద నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఆర్‌ఐఒ విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను అడిగి వారి వద్ద నుండి సమాధానాలు రాబట్టి సంతప్తి వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల లో పనిచేసే వివిధ శాఖల అధ్యాపకులతో, ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్‌ఐఒ మాట్లాడుతూ, అధ్యాపకులు పాఠ్యాంశాల బోధనలో సులభ శైలి మెళకువ లతో బోధించాలన్నారు. కళాశాలలో జరుగుతున్న త్రైమాసిక పరీక్షల విధానాన్ని ఆర్‌ఐఒ పరిశీలించి, సంతప్తిని వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, అధ్యాపక బందం కలిసి ఆర్‌ఐవో. పి.వరప్రసాద నాయుడును ఘనంగా సత్కరించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండల వ్యవసాయాధికారి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాలలో పంటకోత ప్రయోగాలు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం పై గ్రామ రెవిన్యూ అధికారుల, గ్రామ వ్యవసాయ సహాయకుల కు సంయుక్తంగా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారీ , తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందజేయాలని సూచించారు. వివిధ రకాల వ్యవసాయ రుణాలు, ఇతర ప్రయోజనాలు భూమి యజమానుల హక్కులకు భంగం కలిగించకుండా కౌలు రైతులకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చుతుందని తెలిపారు. వ్యవసాయ సహాయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు మండలంలో కౌలు రైతులని గుర్తించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని వ్యవసాయ శాఖ అధికారి బి రవికుమార్ మంగళవారం తెలిపారు. పంటలు సాగు చేస్తున్న కవులు రైతులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. గుడ్లూరు సచివాలయం కేంద్రంలో రైతులతో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. గుర్తింపు కార్డులు పొందిన కవులు రైతులకి వంట సాయం కోసం బ్యాంకులో రుణాలు మంజూరు చేస్తామని, సబ్సిడీపై విత్తనాలు పురుగు మందులు వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని తెలిపారు. వ్యవసాయ సహాయకులు రోషిని విజయేంద్ర రేవతి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని మాచ వరంలో మంగళవారం జరిగిన ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ కందుకూరు ఉప సంచాలకులు డాక్టర్ జి శ్రీధరరావు, సహయ సంచాలకులు డాక్టర్ జె. చంద్ర మోహన్ పరిశీలించారు. . రైతు సోద రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు గ్రాసం సాగు చేసుకొనేవాళ్లు 75శాతం రాయితీ తో హైబ్రిడ్ జొన్న విత్తనాలు పశు వైద్య కేంద్రం, అన్నీ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్, ఎంపీటీసీ లు శ్రీనివాసులరెడ్డి, కోటేశ్వరరావు ,టిడిపి నాయకులు చిరంజీవి రెడ్డి, మహేంద్ర, అయ్యలరెడ్డి, బీరం. వెంకటేశ్వర్లు,సాధినేని మాల్యాద్రి, నీలిశెట్టి. శ్రీను ఉన్నారు.

ఓజోన్ పొరను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ పర్యావరణానికి మానవుడు నష్టం కలిగించడం వల్ల ఓజోన్ పొర క్షీణిస్తుందన్నారు. క్లోరో ఫ్లోరో కార్బన్‌ల యొక్క వినియోగం, పెరిగిపోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని ఫలితంగా ఓజోన్ పొర దెబ్బ తింటుందని తెలిపారు. పర్యావరణాన్ని అతి ముఖ్యమైన ఓజోన్ పొరను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం, ముఖ్యమైన బాధ్యత అని ఆయన తెలిపారు. .రసాయన శాస్త్ర విభాగ ఇంచార్జ్ బి కమల్ బాబు మాట్లాడుతూ,1994లో జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. 1987లో మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకం చేసిన తేదీకి జ్ఞాపకార్థంగా దీనిని నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. కళాశాల ఫిజిక్స్ విభాగ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎన్‌వి.శ్రీహరి మాట్లాడుతూ ఓజోన్ పొర జీవరాశికి రక్షణ కవచంలా ఉంటుందన్నారు. ఇంకా రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె వి పద్మావతి, జంతు శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఐ అనూష ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు అనేక మోడల్స్, చార్ట్స్ తో ఎంతో అవగాహన కల్పించే ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఎం తిరుపతి స్వామి. కె నరేష్ రాజా,జి బ్రహ్మయ్య, డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసరావు ఉన్నారు

ఓజన్ పరిరక్షణ దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

20న సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :నెల 20న మధ్యాహ్నం 2 గంటలకు వలేటివారిపాలెం మండల కేంద్రంలో సిఐటియు 6వ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి సాదు. చెన్నకేశవులు తెలిపారు. ఈ మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలో ఉద్యోగులు, కార్మికులు, స్కీం వర్కర్లు, అసంఘటితరంగ, కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యా చరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మహాసభ జయప్రదానికి ఈరోజు రాత్రి వలేటివారిపాలెంలో సన్నాహక సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా నాయ కులు జివిబి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్, సిఐటియు మండల నాయకులు ఎస్. డి. గౌస్ బాషా, ఎం సుభాను ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సర్వేపల్లిలో అభివృద్ధికి పెద్దపీట

ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

సరేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని, ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెంకటాచలం మండలం, చెముడుగుంట పంచాయతీలో రూ.1.08 కోట్లతో చేపట్టిన అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.38 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, ఎస్టీ కాలనీలో ఎంపీ బీద మస్తాన్ రావు నిధులు రూ.30 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేశామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అభివద్ధి పనుల జాతర మొదలైందలైయిందన్నారు. చిన్న చిన్న పంచాయతీల్లోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. వైసీపీ పాలనలో కోట్ల రూపాయలు పెట్టి నిర్మించిన డ్రైన్లు ప్రజలకు ఉపయోగం లేకుండా పోయాయన్నారు. ధనార్జనే ధ్యేయంగా చేసిన పనుల కారణంగా మురుగు నీరు రివర్స్ లో పారుతూ ఎక్కడికక్కడ స్తంభించిపోతోందన్నారు. ఇప్పుడు ఆ డ్రెయిన్లను పగలగొట్టి కొత్తవి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. అందరూ నానో యూరియా వాడకంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రోడ్డు ప్రారంభిస్తోన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కందుకూరులో వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి జంగాల అనిల్ వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనముల ధ్రువపత్రాలను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుచున్న 7 ద్విచక్ర వాహనములను,ఒక ఆటో రిక్షా లపై కేసు నమోదుచేసి కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు సీజ్ చేయడం జరిగినది. ఈకార్యక్ర ొమంలో భాగంగా ప్రాంతీయ రవాణశా ఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్సు కలిగివుండి అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకున్న వాహనచోదకులను ప్రోత్సహిస్తూ ఆపిల్ యిచ్చి ఇదేవిధంగా కందుకూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క వాహనదారులు బాధ్యతగా ఉంటూ ఎవరు కూడా ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానములకు చేరు కోవాలని తెలిపారు.

వాహన చోదకులకి అవగాహన కల్పిస్తున్న ఆర్‌టిఒ టివియన్ లక్ష్మీ

Before The III Addl. Motor Accident Claims Tribunal : Nellore

M.V.O.P.No. 330 / 2025

1.Gonugunta Vijaya Lakshmi
2. Gonugunta Suvarchala
3. Gonugunta Dhanamma - Claimants

Versus

1. Shaik Shubhan
and 2 others - Respondents

Notice

To,
R2. Shaik Saleem,
S/o **Chanbasha,** (Owner of the Hero Splendor Plus Motor Cycle),
Residing at Reddy Gunta, Kodavaluru,
SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-10-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.వి.కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 7 / 2020
O.S.No. 61 / 2017

ఏనుగు ప్రభాకర్ – డి.హెచ్.ఆర్
Vs
తురకా క్రిష్ణ కుమారి – జె.డి.ఆర్

నోటీసు

To,
తురకా క్రిష్ణ కుమారి, భర్త **టి.శ్రీనివాసులు,**
డోర్ నెం.25/1/838, పొదలకూరు రోడ్డు,
బెంగుళూరు అయ్యంగర్ బేకరి దగ్గర,
ఏ.కె.నగర్ పోస్టు, నెల్లూరు–524004.

పై నెంబరు గల ఇ.పి.లో డి.హెచ్‌ఆర్ తన డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ తాలూకూ స్థిరాస్తిని వేలం వేయమని కోరుతూ ఇ.పి.దాఖలు చేయడమైనది. దరిమిల్లా సదరు జె.డి.ఆర్ దావా తీర్పు మీద నెల్లూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఎ.ఎస్.నెం.80/2022 అప్పిలు దాఖలు చేసి స్టే ఉత్తర్వులు పొంది ఉన్నందున సదరు కోర్టు వారు ఇ.పి.ని క్లోస్ చేసినారు. తదుపరి అప్పిలును తే29-11-2024దిన కొట్టివేసినారు. కావున సదరు ఇ.పి. తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు మీ నోటీసు నిమిత్తం **తే24-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.చంద్రశేఖర్, బి.కాం., బి.ఎల్.,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1127 / 2021

M/s. Union Bank of India,
Branch offfice at Brindavanam, Rep.by its Branch Manager, Nellore, SPSR Nellore District - Plaintiff

Vs

Mettukuru Krishna Jeevi Reddy - Defendant

Notice to Defendant

Mettukuru Krishna Jeevi Reddy,
S/o **Venkata Reddy,**
Flat No.5, 4th Floor,
Medos Apartment, Saptagiri Colony,
Nellore-524004.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే.6-10-2025.ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం။లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 29 / 2024

తల్లపనేని తిరుపతినాయుడు – వాది
Vs
కొప్పల్లి లక్ష్మినారాయణ – ప్రతివాది

దావాసమను

టు,
కొప్పల్లి లక్ష్మినారాయణ, తండ్రి **నాగేశ్వర రావు,**
హిందూ, వయస్సు 46 సం॥లు, వ్యాపారం,
గుర్రంవారిపాలెం, కందుకూరు పట్టణము, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన **దావా నెం.29/2024** నందు మీయొక్క దావా సమను నిమిత్తం శ్రీయుత కోర్టువారు **తే18-09-2025ది నకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే18-09-2025దిన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారియెదుట మీరు స్వయంగా గానీ లేదా మీయొక్క న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 18-09-2025

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జునరావు**
తేది: 17-09-2025 బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.37 OF 2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd.,
Ongole Rep By its branch Manager/Foreman ....Disputant
AND
Shaik Ahamed Basha & Others ....Opponents

To
OPP 3) :- Veeragandham Kishor Kumar, S/o V.Srinivasa Rao, Aged about 37 years, Occ: Consultant, Atos Global IT Solutions and services Pvt.Ltd, R.M.Z. Centennial ITPI Main road B.B Block, White field, Bangalore.560048, R/at. D.No:1-6, Near Ramalayam, Chemidithapadu (V), Gudlur Mdl, Nellore Dist. Ph. No. 9700864523

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 2,46,773/- with subsequent interest and costs and the matter stands posted to 30-09-2025 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Deputy Registrar of Chits Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

సజ్జ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో సజ్జ పంటలు పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు రైతు భరోసా కేంద్రంలో సజ్జ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కొత్తపల్లి గ్రామంలో సజ్జపంట రైతులతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామసచివాలయాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా సజ్జ పంట కొనుగోలు చేసి మెట్ట రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సజ్జ పంట రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీతాలు పెంచాలని కార్మికుల నిరసన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు జీతాలు పెంచాలని మంగళవారం విధులను బహిష్కరించి బోగోలు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఏడుకొండలు, కట్ల విజయమ్మ మాట్లాడుతూ బోగోలు మేజర్ పంచాయతీలో 20 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. బోగోలు మేజర్ పంచాయతీ కావడంతో పని ఎక్కువగా ఉంటుందని, జీతం రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారని, జీతాలు పెంచాలని అధికారులను ప్రశ్నిస్తే ఈ జీతమే ఎక్కువ.. వరితేస్తే చేయండి లేకపోతే మీ ఇష్టం అంటూ.. సమాధానం చెప్తారని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రతినెల జీతాలు సమయానికి అందించాలని ఈ నెల కొంచెం లేట్ అయిందని తెలిపారు. కార్మికుల సమ్మెలో ఉన్నారని తెలుసుకున్న మండల టిడిపి కన్వీనర్ బీజవోలు వాసి నాగేశ్వరరావు వారి సమస్యలను మండల అధికారులతో మాట్లాడి పరిష్కార మయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు తిరిగి విధుల్లో హాజరయ్యారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి దేవి దేవస్థానంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శరన్నవ రాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎంఎల్ఎ కోరారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ రాధాకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

డిబిఎస్‌లో ఉద్యోగాలకు ఎంపికలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులకు దేశంలోనే పేరు పొందిన కంపెనీ "టాటాలెక్సి కమ్యూనికేషన్" సంస్థ బెంగళూరు వారు మంగళవారం ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులకు మూడు రౌండ్ల ఎంపిక ప్రక్రియలో 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఫైనల్ రౌండ్‌లో 8మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధి డిబిఎస్ యాజమాన్యానికి తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రావు, ఇసిఇ హెచ్ఒడి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్ సేవర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం కావలి 40వ వార్డు, కామాటివారి వీధిలోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు విద్యా సామగ్రి పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు, గ్లూబులను, బాలింతలకు ఐరన్ సిరప్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ సేవర్ ట్రస్ట్ రెడ్డి మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ బాలలందరు బడిలో వుండాలని, పనిలో వుండరాదని, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, చిన్నారుల విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు. తదుపరి గర్భిణులు, బాలింతలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగనవాడీ టీచర్ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

కావలి డిపోలో ఆర్ఎం తనిఖీలు

ప్రజాశక్తి-కావలి : ఏపిఎస్ ఆర్‌టిసి నెల్లూరు రీజనల్ మేనేజర్ (డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్) షేక్.షమీమ్ మంగళవారం కావలి డిపోను, గ్యారేజ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం వల్ల కండక్టర్లకు ఇబ్బందులు పడుతున్నారని విలేకరులు వారి దృష్టికి తీసుకురాగా, ఆమె స్పందించి, మాట్లాడుతూ ఈ పథకం వల్ల సిబ్బందికి పెద్దగా ఇబ్బంది ఉండటంలేదన్నారు. ఇప్పుడు ప్రయాణికుల డబ్బులిస్తే, వాటిని లెక్కలు చూపించాలని ఉండేదన్నారు. ఇప్పుడు బస్సు ప్రయాణం మహిళలకు ఉచితం కావున, కేవలం నమోదు చేసే, టిక్కెట్లు ఇవ్వడం మాత్రమే జరుగుతుందన్నారు. కొత్తలో కొన్ని ఇబ్బందులు ఉన్నా, పథకం పాతబడే కొద్ది డ్యూటీలు సులభంగా ఉంటుందన్నారు. కావలిలో ఆక్ పెన్సీ రేట్ జిల్లాలోనే ఎక్కువగా 111శాతం ఉందని, ఇట్టి ఆర్.ఎం. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి డిపో మేనేజర్ అదినారాయణ, మెకానిక్ ఫోర్ మాన్ ఖాజా మొహిద్దీన్, ఎడిఎం. కల్యాన రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం మండల పరిషత్ పాఠశాల వెన్నవాడలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గుర్తింపు కార్డులను దాతల సహకారంతో పంపిణీ చేసినట్లు ఎఇఒ-2 కొల్లు చలపతిరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కొల్లు చలపతి మాట్లాడుతూ ఐడి విద్యార్థుల శాస్త్రీయ ప్రయోజనానికి ప్రతీక అని, మీ పేరు, పాఠశాల వివరాలు, తరగతి వివరాలు ఈ కార్డులో ఉండటం వల్ల మీరు ఎక్కడికి వెళ్లినా మీరు ఈ పాఠశాల విద్యార్థి అన్న గౌరవం పొందుతారని, తెలిపారు. బాగా చదివి మంచి పౌరులుగా దేశానికి ఉపయోగపడేలా ఎదగాలని సూచించారు. దాత తెలుగు భారతి సేవాసమితి గౌరవ సలహాదారు సోమవరపు యానాదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల చెప్పినట్లు నడుచుకొని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాజు, ప్రధానోపాధ్యాయులు కె.రవీంద్ర కుమార్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఎస్ఎంసి మెంబర్ కిరణ్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి : ముసునూరు రామచంద్రాపురంలో కావలిలో జరుగుతున్న రైల్వే అండర్ పాస్ పనులను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. అండర్‌పాస్ రెండు వైపులా తిరిగి పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించారు. ఈ అండర్ పాస్ పూర్తయితే కావలి పట్టణ ప్రజలకు మార్గం సులువు కానుంది. ప్రజలకు ముసునూరు రైల్వే గేటు వద్ద పడిగాపులు తప్పనున్నాయి.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి పోటీ పరీక్షల్లో తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అనంతసాగరం గ్రంథ భాండాగారి నారాయణరావు సూచించారు. మంగళవారం మద్దూరుపాడు పాఠశాల విరామ సమయంలో స్థానిక బిజెఎస్‌ఎం జెడ్‌పి హైస్కూల్‌ను సందర్శించి 7వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం 7వ తరగతి అంశాలపై కార్యక్రమంలో మేధో పోటీలను నిర్వహించారు. సుమారు 20 అంశాల పరిశీలన డిక్టేషన్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ఆంగ్ల తెలుగు కథల పుస్తకాలు పాఠశాల హెచ్ఎం ఎ.విజయలక్ష్మి చేతుల మీదుగా బహూకరించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి గ్రామంలో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి ఎన్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా అధికంగా వాడడం వల్ల పొలంలో భూసారం తగ్గి చౌడు భూములుగా మారే అవకాశం ఉంటున్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెంచి పచ్చిరొట్ట పైరులను లేదా సేంద్రియ ఎరువులను వాడి భూమిలో కలియదున్నితే యూరియా వాడకాన్ని తగ్గించి భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ప్రతిపంటకు అవసరమైన సిఫారసు మేరకే ఎరువులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులతో చర్చించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సహాయకులు ప్రవీణ్ సాయి, రైతులు పాల్గొన్నారు.

వాగులో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జడ్డంగోడిపల్లి పంచాయతీ కొత్తపల్లిలోని పిల్లపేరు వాగు దాటుతుండగా శాగం శివరాం (15) మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు.. పిల్లా పేరులోని నల్లరాతి మడుగులో గేదెలు మేతకు వెళ్లగా వాటిని మేపడానికి శివరాం, గంగిరెడ్డి వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో శివరాంను వాగు అవతల ఉంచి గంగిరెడ్డి వాగు దాటి గేదెలు కోసం వెళ్లారు. ఈ క్రమంలో శివరాం వాగు దాటుతుండగా వాగులో పడి మృతి చెందాడు. దాంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సరస్వతి నిలయాలకు కేంద్రంగా 'ఆత్మకూరు'

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున విద్యాలయాలను నెలకొల్పి సరస్వతీ నిలయాలకు కేంద్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలియజేశారు. మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను మంత్రి సందర్శించారు. గురుకుల పాఠశాలలోని హాస్టల్ గదులు, భోజనశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్‌లో వసతి, భోజనం, పరిశుభ్రత మొదలైన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని మంత్రికి వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతవారం రోజుల క్రితం గురుకుల పాఠశాలలో జ్వరాలు ప్రబలిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై విద్యార్థులకు వైద్యసేవలు అందించి పరిస్థితిని చక్కదిద్దినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నారని, తిరిగి పాఠశాలకు వస్తున్నారన్నారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వైద్య చికిత్స అందించారన్నారు. కొంతమంది విద్యార్థులకు భరోసా కల్పించేందుకు అన్నిరకాల మందులు ఇచ్చి తమ తల్లిదండ్రుల వద్దకు పంపించినట్లు తెలిపారు. ఎక్కడా రాజీ పడకుండా విద్యార్థుల ఆరోగ్యభద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అక్కడ వున్న డంపింగ్ యార్డును ఊరికి దూరంగా ఏర్పాటుచేసిన డంపింగ్‌యార్డుకు తరలించేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. సోలార్‌హీటర్లు కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. బిసి, ఎస్‌సి, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను తమ హయాంలోనే ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. సిఎం హామీ మేరకు స్కిల్ డెవలప్మెంట్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆనం పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని విప్లవాత్మక సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తూ, ప్రతి విద్యార్థికి కూడా నాణ్యమైన విద్య, భోజనం, విద్యాసామగ్రి అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, డిఇఒ బాలాజీరావు, ఆర్‌డిఒ పావని, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ శేషారత్నం, తహశీల్దార్ పద్మజ, గురుకుల పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.ఒ.కె.రూత్, వార్డెన్ స్వాతి, గురుకుల పాఠశాల అధ్యాపకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రయివేటు బస్సులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రయివేటు బస్సులపై చర్యలు తీసుకోవాలని ఆటో కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. జిల్లా ఆటో కార్మిక సంఘం ఇందుకూరుపేట మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్‌టిఎ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నెల్లూరు నుండి ఇందుకూరుపేటకు నిబంధనలు అతిక్రమించి ప్రయివేట్ బస్సులు నడుపుతున్నారని వీటిపై చర్యలు చేపట్టాలని ఉప రవాణా కమిషనర్‌కు ఆటో కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఇందుకూరుపేట, జగదేవిపేట, పల్లిపాడు గ్రామాల నుండి దాదాపుగా 400 ఆటోలు తిరుగుతున్నాయని గతంలో సిటీ బస్సులు టైమింగ్ సార్టింగ్, ముగింపు పాయింట్ గురించి చర్చించడం జరిగిందని తర్వాత రూల్స్ ప్రకారం బస్సులు నడుస్తున్నాయని. ఈ మధ్యకాలంలో 7 బస్సులు ఈ రూట్‌లో తిరుగుతున్నాయని, ఎన్నికల వాగ్దానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికుల జీవనం పూర్తిగా దెబ్బతిన్నదని ఇప్పుడూ మళ్లీ సిటీ బస్సులు నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్నాయని తెలిపారు. దాని కారణంతో ఆటో కార్మికుల ఆర్థిక పరిస్థితి ఇంకా దిగజారుతుందని తెలిపారు. అధికారులు బస్సుల యజమానులతో మాట్లాడి వారికి నిర్ణయించిన రూట్లలోనే బస్సులు తిప్పాలని ఆవిధంగా జరగని పక్షంలో బస్‌ల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నేతలు కే.సురేష్, మారుబోయిన రాజా, ఇందుకూరుపేట ఆటో యూనియన్ కార్యదర్శి దయాసాగర్, సభ్యులు శీను, వెంకయ్య, కిష్టయ్య, రామారావు, రాము, లోకేష్, డీజే మల్లి, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మికులు

మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : అట్రాసిటీస్ కేసు ల నిందితులను వెంట నే అరెస్టు చేయాలని కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు. కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం నేలపాటి రఘురామయ్య అధ్యక్షతన నెల్లూరులోని కెవిపిఎస్ ఆఫీసు లో జరిగింది. సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ ఈ మధ్యన జిల్లాలో దళితులపై మనుబోలు మండలం వీరంపల్లి, చేజర్ల మండలం మడపల్లి, బోగోలు మండలం తెల్లగుంట, ఆత్మకూరు మండలం బసవరాజుపాలెం, గుడ్లూరు మండలం డప్పొళమ్ పాడు, సైదాపురం మండలం మొలకల పుండ్లలో వరుసగా దాడులు జరిగాయని, జరుగుతున్నాయని పోలీసులు అట్రాసిటీస్ కేసులు కడుతున్నప్పటికీ నిందితులను వెంటనే అరెస్టు చేయకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయన్నారు. అట్రాసిటీస్ కేసుల నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. దానికోసం 25వ తేదీ విజయవాడలో అట్రాసిటీస్ బాధితులతో జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల జనరల్ బాడీలు జరిపి మండల కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానం చేశారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆత్మకూరు నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోనె.దయాకర్, మోడే గుంట రామచంద్రయ్య, కే జాన్, బీసీ భాస్కర్, అట్రాసిటీఃస్ జిల్లా కమిటీ మెంబర్ కేశం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆనం కైవల్యారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఏకైక కుమార్తె ఆనం ముని రెడ్డి లీలా కైవల్యా రెడ్డి 39వ జన్మదిన వేడుకలు ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్లో టిడిపి నాయకులు కార్యకర్తల అభిమానుల నడుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆనం కైవల్యా రెడ్డి జన్మదిన సందర్భంగా అన్న క్యాంటీన్లో వెయ్యి మందికి భోజనం ఏర్పాటు చేశామన్నారు. అభయాంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

డ్రెయినేజీ కాలువకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-కావలి

శాంతినగర్‌లో ఉన్న డ్రెయినేజీ కాలువకు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ 20వ వార్డు శాంతినగర్, కృష్ణ బలిజ వారి వీధిలో ఉన్న సైడు కాలువ సక్రమంగా లేనందున మురికి నీరు కిందకు పోవడం లేదన్నారు. దానివలన కాలువ నుండి డ్రెయినేజీ పైపుల గుండా ఇళ్లలోకి మురికి నీళ్లు వస్తున్నాయని, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షాలు పడ్డప్పుడు రోడ్డుపై నుండి ఇళ్లలోకి కూడా మురికి నీరు చేరుతుందన్నారు. సుమారు మూడు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. ఈ వీధిలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని అయినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పుడు మరలా కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి వెంటనే సైడ్ కాలువ మరమ్మతులు చేపట్టాలన్నారు. వర్షాలు వస్తే మళ్లీ ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముందుగానే సైడ్ కాలువల పనులు చేపట్టి, ప్రజల ఇబ్బందులను తీర్చాలని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, స్థానిక నాయకులు వై.కృష్ణమోహన్, పి.తిరుపాలు స్థానిక ప్రజలు సిహెచ్.ప్రవీణ్, వై.ఉదయ్, బి.అనిల్, పి.సురేంద్ర, బాబురావు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శాంతినగర్ వాసులు

మెట్టప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా కలెక్టర్, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ బండగానిపల్లి పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి మెట్టప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయం ఎదుట పంచాయతీ భూ సమస్యల లబ్ధిదారులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండగానిపల్లి పంచాయతీలో రైతులు పాడిపంటపై ఆధారపడి అధిక వడ్డీలతో పసుపు పంట జీవనాధారంగా పండించుకుంటు జీవనం సాగిస్తుంటారు కానీ గతంలో పంచాయతీ అర్హులైన లబ్ధిదారులకు ఇచ్చిన భూ పంపిణీలో పాస్ బుక్కులు అడంగల్ జరిగిన రీసర్వేలో వారి పేర్లు నమోదు కాలేదని దానితో బ్యాంకు రుణాలు ప్రభుత్వ పథకాలు అందుకోక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యపై ఎన్నో రెవెన్యూ సదస్సులలో ప్రజాస్పందనలో అర్జీలను ఇచ్చిన పరిష్కారం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండల రెవెన్యూ అధికారులు స్పందించి పాసుబుక్ కలిగిన ప్రతి లబ్ధిదారున్ని గ్రామంలో పర్యటించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

భూసేకరణపై గ్రామసభ

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని ఉలవపాళ్ల సచివాలయంలో భూసేకరణపై గ్రామసభను తహశీల్దార్ పి.కృష్ణ నిర్వహించారు. రైతుల నుంచి అభ్యంతరాలు ఏమన్నా ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సర్వేనెంబర్ 47లో సుమారు 22.04 సెంట్ల భూమిని ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం భూసేకరణ చేపట్టిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపిఐఐసి సుమారు 22 ఎకరాలు కావాలని అడగడంతో ఉలవపాళ్లలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 47లో 22 ఎకరాలను కేటాయించినట్లు వారు తెలిపారు. రైతుల నుంచి భూమికి సంబంధించిన పత్రాలను తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఒ బాలనాగమ్మ, విఆర్ఎ సురేష్, తదితరులున్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

ప్రజాశక్తి-కావలి : స్థానిక కళాశాల ప్రీ మెట్రిక్ వసతి గృహం లో తల్లిదండ్రుల సమా వేశం నిర్వహించారు. అసిస్టెంట్ బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్ వి.అరుణమ్మ, వార్డెన్‌లు విజయలక్ష్మి, నాగేశ్వ రమ్మ, బి.కె.చలపతిరావు, ట్యూటర్ గౌస్ బాషాలు పాల్గొని సమావేశం నిర్వహించి, విద్యార్థుల సంరక్షణ, క్రమశిక్షణ, స్టడీ క్లాసులు, తదితర అంశాలపై సమీక్ష జరిపారు.

హాస్టల్‌లో రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో వసతి గృహాలను సోమవారం మండలాధికారులు తనిఖీలు చేశారు. అందులో భాగంగా సహాయ సాంఘీక సంక్షేమ అధికారి రమణారెడ్డి బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ వసతులు గురించి ఆరాతీసి, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతి జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వసతి గృహం శిథిలావస్థలో ఉన్నందున అద్దె భవనంలోకి మార్చుమని జిల్లా సాంఘీక సంక్షేమ, సాధికారిత అధికారి తెలియజేశారన్నారు. నూతన వసతి గృహనిర్మాణం కోసం పిఎం అజయ్ పథకం క్రింద మంజూరు కోసం ప్రపోజల్స్ పంపామన్నారు. త్వరలో వసతి గృహాన్ని అద్దె భవనంలోకి మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట వార్డెన్‌లు అలీ, సూర్యకుమారి ఉన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఘనంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ వ్యవస్థాపక దినోత్సవం డిపో అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక డిపో ఆవరణంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో డిపో కార్మిక సిఐటియు. రైతుసంఘం నాయకులతో ఘనంగా నిర్వహిస్తున్న వేడుకలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ డిపో కార్మిక సంఘం ఏర్పాటు ఎస్‌డబ్ల్యుఎఫ్ పోరాటాలు మిత్ర డిపో కమిటీల ఐక్యత తదితర అంశాలపై కొనియాడారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ కమిటీలో ప్రతి ఒక్కరికీ ఆహ్వానం ఉందని ఐక్యతతో ప్రతి సమస్యను పోరాడుకుందామని సభ్యత్వాలను ప్రతిఒక్కరూ సకాలంలో తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఎస్.రవి, రీజనల్ బాధ్యులు ఎస్దాని, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, పబ్లిసిటీ సెక్రటరీ వై.సుదర్శన్, కమిటీ సభ్యులు ఖాన్‌సా, నజీర్, పి.నరసయ్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతు ఆత్మహత్యలపై కమిటీ విచారణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని తాళ్లూరు గ్రామంలో రైతు ఆత్మహత్యలపై మండలస్థాయి రైతుల ఆత్మహత్యలు కమిటీ విచారణను మంగళవారం కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, బోగోలు మండల తహశీల్దార్ సాన శ్రీనివాసులు రెడ్డి గ్రామస్థులతో కలిసి సమగ్ర విచారణ చేపట్టారు. రైతు కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యలకు దారితీసిన సామాజిక, ఆర్థిక, పంట సమస్యలు వంటి కారణాలను సమగ్రంగా విచారించారు. గ్రామస్థుల నుండి వాస్తవాలు సేకరించి, నిజ నిర్ధారణ కోసం అన్ని వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



విచారణ చేపడుతున్న ఆర్‌డిఒ

వసతి గృహంలో తనిఖీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంగళవారం చిలకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ బిసి బాలుర హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్లో నీటి వసతిని పరిశీలించారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి సక్రమ నిర్వహణకు తగు సూచనలు అందజేశారు. వీరివెంట హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేయర్లతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-కావలి : కావలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఒ) ఎం.సన్నీవంశీకృష్ణ మంగళవారం ఆర్.డి.ఒ. కార్యాలయ మీటింగ్ హాల్‌లో ఇటీవల కావలి రెవెన్యూ డివిజన్‌లో జరిగిన రీసర్వేలో ఫేజ్ – 1, 2, 3లలో చేపట్టిన చర్యలను గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డిటి ఊరుజ్, డివిజనల్ సర్వే ఇన్‌స్పెక్టర్–1 ఆర్. శ్రీనివాసరావు, డి.ఐ. –2 మూర్తి, అన్ని మండల సర్వేయర్లు, సంబంధిత గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల సరిహద్దు ధ్రువీకరణాలు, ప్రభుత్వ భూముల సరిహద్దు నిర్ణయాలు, ఎఫ్‌పిఎల్ఆర్, జాయింట్ ఎల్‌పిఎంఎస్, మీసేవ సర్వీసులు, ఎఫ్ లైన్స్, పట్టా సబ్ డివిజన్లు, ఒఎస్‌డి సంబంధించిన అంశాలపై సమావేశంలో పై ఆర్.డి.ఒ. సమగ్ర సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులందరూ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ వంశీకృష్ణ

In the Court of the Principal Senior Civil Judge : Nellore

E.A.No. 80 / 2025
E.P.No. 95 / 2022
O.S.No. 311 / 2014

Cherukuru Raja - Petitioner/Auction Purchaser / D.Hr. / Plaintiff

Vs

Iska Seshamma - Respondent / J.Dr./ Defendant

Notice Under Order 21 Rule 95 and 96 of C.P.C

To,
Iska Seshamma, W/o **Sreenivasulu,**
R/o Pedda Cherukuru Village,
Nellore Rural Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు/ ఆక్షన్ పర్చేజర్ / డి.హెచ్ఆర్ / వాది ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని స్వాధీన పరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 21, రూల్ 95 అండ్ 96 సి.పి.సి ప్రకారం ఇ.ఎ.నెం.80/2025 ను దాఖలు చేసియున్నారు. సదరు ఇ.ఎ.లో మీకు నోటీసు నిమిత్తం **తే23-09-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Petition Schedule Property

SPSR Nellore Registration District, Stone housepet Sub Registration, Nellore City, Pedda Cherukuru Patta No.1, S.No.72, for an extent of Ac. 2-32 1/2 Cents, init 15 ankanams or 100.335 sq.mts. of vacant site **bounded by : East :** Site belongs to Anil Reddy, **South :** Colony, **West :** Road, **North :** Site belongs to Duvvuru Padma.

యు.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్/ఆక్షన్ పర్చేజర్/డి.హెచ్ఆర్/వాది తరపు అడ్వకేట్,
నెల్లూరు, సెల్: **98491 93077**

In the Court of the Principal District Judge : Nellore

E.P.No. 198 / 2025

A.C.P. (CNICA-FIVE-STAR) No. 237 of 2023

M/s. **FIVE STAR BUSINESS FINANCE LIMITED,** Represented at present by Authorized Signatory **Yerramsetty Shyam Prasad,** Regional Legal Manager - D.Hr./Claimant

Vs

1. Gosala Tirupathamma and another - J.Drs / Respondents

Notice

To,
JDR-1. **Gosala Tirupathamma,**
W/o **Kumaraswamy,**
JDR-2. **Gosala Kumaraswamy,**
S/o **Nagaiah,** JDR's 1 and 2 are Residents of No.3-120, Bhimwarappadu Village, Kondapuram Mandal, Nellore (Dist.)-524329, SPSR Nellore District.

పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకా స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 (1ఎ) నోటీసు నిమిత్తము **తే24-09-2025**దికి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.సుభాషిణి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: NELLORE

I.P.NO. 65 / 2025

Puvvadi Sai Kumar - Petitioner

Vs.

1. Voleti Audinarayana
2. Konijeti Abilash
3. Shaik Hasan
4. Thanneru Padmanabam
5. Kopparapu Sudhakar
6. Puvvadi Venkaiah
7. Konagalla Satyanarayana
8. Kolla Ram Kumar
9. Araveti Phanidra
10. Avva Dharmaiah
11. Yaddala Nageswara Rao
12. Surisetty Narendra
13. Thaneeru Kumar
14. Vayugundla Kishan
15. Pabbathi Srikanth
16. Shaik Jaffer
17. Yekollu Deleep Reddy
18. Arani Srinivasa Rao
19. Yanati Srinath Reddy
20. G. Anand - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో **ఐ.పి.నెం.65/2025** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే19-11-2025**ది న **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కొండా రమేష్, B.Com., L.L.B.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the Official Receiver : Nellore

I.P.No. 05/2011

(In The Court of The Civil Judge's Court (Senior Division) : Nellore.

Thummala Venkata Subbaiah @ Thummala Venkata Subbaiah Naidu - Petitioner

Vs

1. Madamanchi Venkata Subbaiah
2. Talluru Venkateswarlu
3. Yanam Venkateswarlu - Respondents

వేలం నోటీసు

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా మదమంచి వెంకట సుబ్బయ్య గారి మీద తుమ్మల వెంకట సుబ్బయ్య @ వెంకట సుబ్బయ్య నాయుడు గారు వేసిన ఐపి/ దావాలో తుమ్మల వెంకట సుబ్బయ్య గారికి అనుకూలముగా గౌరవనీయులైన కోర్టు వారు తీర్పు చెప్పినారు. ఈ క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలం వేసి ఆ వచ్చిన డబ్బులను తుమ్మల వెంకట సుబ్బయ్య @ వెంకట సుబ్బయ్య నాయుడు గారి బాకీ చెల్లించమని అఫిషియల్ రిసీవర్ నెల్లూరు వారిని గౌరవనీయులైన కోర్టు వారు ఆదేశించినారు. మదమంచి వెంకట సుబ్బయ్య (రెస్పాండెంట్ నంబర్ 1) చే తాళ్లూరు వెంకటేశ్వర్లు పేరున రిజిష్టర్ చేసి ఇచ్చిన విక్రయ పత్రమును తదుపరి విక్రయ పత్రములను గౌరవనీయులైన శ్రీ కోర్టు వారు రద్దు పరిచినారు. ఈ విషయమై లోగడ మీకు నోటీసు పంపించడమైనది. అయినను మీరు ఎటువంటి సమాధానము తెలియచేయలేదు. కావున అఫిషియల్ రిసీవర్ నెల్లూరు వారు ఈ క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని **తేది: 27-10-2025 ఉదయం 10.30 గంటలకు** వేలం వేయబడును. ఈ విషయమై ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపర్ నందు ప్రకటన జరిపించమని ఉత్తర్వులు జారీ చేయడమైనది.

Auction Schedule Property

SPSR Nellore Registration District - Stone Housepeta Sub-Registration Nellore Corporation - Stone Housepeta Lakshmipuram - Ward No.3, Door No.562/2 - Assesment No.4000/52 - an Extent of 14 Ankanams 55 Square Feet House Site and RCC Roofed Building Consisting of Ground Floor, 1st Floor, 2nd Floor, 3rd Floor with in the Following **Boundaries : East :** Municipal Road, **South :** House Belongs to Alavala Lakshminarayana, **West :** House Belongs to Alavala Lakshminarayana, **North :** Municipal Road, Within above boundaries an extent of 14 ankanams 55 square feet or 118.11 square yards RCC roofed building with all fittings etc.,

వేలం తేది: 27-10-2025

Official Receiver
Collectorate Compound, Nellore.

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P.No. 901 / 2022
O.S.No. 135 / 2017

వంగపాటి పద్మజమ్మ – డి.హెచ్.ఆర్ / వాది

Vs

1. పొనకా వెంకట శేషారెడ్డి (Died)
2. పొనకా పుష్పవేణి
మరియు యితరులు – జె.డి.ఆర్స్ / ప్రతివాదులు

ఇ.పి. నోటీసు

To,
పొనకా త్రినాథ్ రెడ్డి,
తండ్రి లేట్ వెంకట శేషారెడ్డి,
నివాసం, H.No.26-16-328,
ప్లాటినమ్ హైట్స్ అపార్ట్‌మెంట్,
దంర్రో ఫర్నిచరు షాపు దగ్గర,
గూడూరు భాస్కర రామిరెడ్డి లే అవుట్,
నెల్లూరు సిటీ. – 3వ జె.డి.ఆర్.

పై నెంబరున డి.హెచ్.ఆర్ / వాది పై కోర్టులో మీపై పై నెంబరు ఇ.పి.ని దాఖలు చేసి ఉన్నందున పై కోర్టు వారు పై నెంబరు ఇ.పి. నందు మీకు ఆర్డరు –21, రూల్ 66 నోటీసు నిమిత్తం **తే9-10-2025** ది వాయిదా వేసి ఉన్నారు. ఆరోజు పగలు **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ముందు మీరు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనియెడల పై కోర్టు వారు పై ఇ.పి.ని మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

కొండూరు శేషారెడ్డి, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, నెల్లూరు.

ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట: కెనడా దేశంలో ఉన్న ప్రవాసాంధ్రులు గడ్డం రోహిత్ నిఖిల కుమార్తె నక్షత్ర జన్మదిన వేడుకలు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కేంద్రం వ్యవస్థాపకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవానిలు కేక్ కట్ చేసి స్వీట్, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడారు.

రిజర్వాయర్ పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు: మండల పరిధిలోని గుండె మడగల చెరువును రిజర్వాయర్ చేసేందుకు సోమశిల హై లెవెల్ ఫేస్ టు లో మంజూరైంది. సుమారు 50శాతం పనులు కూడా పూర్తయ్యాయి. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్, పులిగుంట్ల మధుమోహన్ రెడ్డి, ఎఇ మల్లికార్జున, సోమశిల డైరెక్టర్ వంటేరు జయ చంద్రారెడ్డి, మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, గాలి నరసపనాయుడు, రైతులు తదితరులు ఉన్నారు.

వైద్య సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి-సంగం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి రేపటి నుండి దేశ వ్యాప్తంగా ప్రారంభమయ్యే స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంపై వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమం విధి విధానాల గురించి వారికి అవగాహన కల్పించారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం గం 2-30 లకు ఎంపిపి పొనుగోటి మౌనిక అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరుగునని ఎంపిడిఒ నరేంద్రదేవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమా వేశానికి మండల స్థాయి అదికారులు, పంచాయతీ కార్యదర్శులు సమగ్ర సమాచారంతో తప్పక హాజరుకావాలని ఎండిఒ సరేంద్రదేవ్ తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన -అర్బన్ 2.0 (అంగీకార్ ప్రోగ్రామ్ 2025)కార్పొరేషన్ పరిధిలో నిర్వహించే కార్యక్రమ వివరాలకు సంబందించిన కరపత్రాలను కమిషనర్ వై.ఓ నందన్ కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, హౌసింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బజార్ ప్రాజెక్టు పనులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ మైపాడు గేటు ప్రాంతంలో జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. దుకాణాల ఫినిషింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్స వానికి అందుబాటులోకి తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు.

చెక్కరిక్షాలు పంపిణీ:

ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం:

ఇద్దరు చల్లా యానాదులకు ఐటిడిఏ (యానాదులు) కార్యాలయపు ప్రాజెక్ట్ అధికారి శ్రీ బి. మల్లికార్జునరెడ్డి బాక్స్ టైపు చెక్కరిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నెల్లూరు రూరల్ మండలం, దొంతాలి గ్రామంలో నివసిస్తున్న 12 మంది చల్లా యానాదులు చెత్తను ఏరుకొని, మోసుకు పోయి గ్రామ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ కు చేరవేస్తున్న విషయం గ్రహించారన్నారు. వారి ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని బాక్స్ టైపు చెక్కరిక్షాలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు.

కొనసాగుతున్న నిరసన

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 సిస్టమ్ వలన రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్త స్టాంపు వెండర్ల అసోసియేషన్ పిలుపు మేరకు నెల్లూరు జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం చేపట్టిన పెన్డౌన్ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. మంగళవారం కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ పెన్డౌన్ నిర్వహించారు. ఎప్పుడూ రద్దీగా ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పెన్డౌన్ కారణంగా పూర్తిగా వెలవెల బోయింది. సాధారణంగా ప్రతి రోజూ వందలాది మంది ప్రజలు తమ పనుల నిమిత్తం వచ్చే ఈ కార్యాలయం, పెన్డౌన్ వలన ఖాళీ కుర్చీలతో మిగిలిపోయింది. డాక్యుమెంట్ రైటర్స్ మాట్లాడుతూ'ప్రభుత్వం అమలు చేస్తున్న 2.0 విధానం వలన పనుల వేగం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దస్తావేజు లేఖరులు మాత్రమే కాదు, తమ పనుల కోసం వచ్చే సాధారణ ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త సిస్టమ్ వల్ల దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నెమ్మదించిపోతోందన్నారు. క్యూలైన్లు పెరిగి ప్రజలు గంటలకొద్దీ వేచి ఉండాల్సి వస్తోందన్నారు. పాత విధానంలోనే పనులు కొనసాగిస్తేనే అందరికీ సౌలభ్యం కలుగుతుంది" అని పేర్కొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-జలదంకి: మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మంగళవారం జలదంకి ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. కేశవరం సర్పంచ్ రావిప్రసాద్ నాయుడు మాట్లాడుతూ తిమ్మసముద్రం యూపీ స్కూల్లో అన్నం వండి పెట్టే మనిషి లేకపోతే ఎంఇఒ, హెడ్మాస్టర్ ఇబ్బందులు పడుతున్నామని చెబితే రూ.10వేలు ఇచ్చి మనిషిని పెట్టామన్నారు. ఇప్పుడు రాజకీయాలతో తీసి వేస్తామనడం ఎంతవరకు సమంజసం అన్నారు. పారిశుధ్య కార్మికులను కూడా తీసి వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, పాఠశాలకు గేటు లేకపోవడం వలన రాత్రిపూట మందుబాబులు మందు తాగి వాతావరణం కలుషితం చేస్తుంటే స్వీపర్ ఆయాగా జె.లక్ష్మమ్మ గట్టిగా హెచ్చరిస్తే ఆమెను తీసేస్తారా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంపై ఎంఇఒ టు నాగేశ్వరరావు వివరణ ఇస్తూ పనితీరు బాగా లేకపోవడం వలనే ఉపాధ్యాయునితో పాఠశాల కమిటీ లెటర్ ఇచ్చారని అందువలనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ జూలియా భాయ్, మండల ఉపాధ్యక్షు రాలు మేకల ధనమ్మ, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

సమ ఆవేశంలో మాట్లాడుతున్న దృశ్యం

నేటి నుంచి ప్రత్యేక వైద్యశిబిరాలు

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళల ఆరోగ్యాన్ని కాపాడి తద్వారా వారి కుటుంబాన్ని బలపరిచాలన్న లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 591 ప్రదేశాలల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు 'స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం) జిల్లా నోడల్ అధికారి డాక్టరు టి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని అల్లీపురం, జగదేవిపేట ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ ఎస్ కె ఖాదరవల్లి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, బ్రహ్మేశ్వర నాయుడు, శ్రావణ్ కుమార్ టిబి నివారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పి-4తోనే పేద, బలహీన వర్గాల అభ్యున్నతి

ప్రజాశక్తి-నెల్లూరు: సమాజంలోని పేద, బలహీన, అల్పాదాయ వర్గాలను ఉన్నతిలోకి తీసుకురా వడానికి పి 4 విధానం దోహదపడుతుందని డైరెక్ట్ రేట్ అఫ్ ఎకనామిక్ స్టాటిస్టిక్స్ డిప్యూటీ డైరెక్టర్ పి. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక కస్తూరిబా కళాక్షేత్రం నందు చీఫ్ ప్లానింగ్ కార్యాలయ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి పి4 కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ, పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్ విధానం ముఖ్యమంత్రి మస్తిష్కంలో నుంచి వచ్చిన మానసిక పుత్రిక అని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో చెప్పిన పలు అంశాలను అవగాహన చేసుకుని పి 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో శిక్షకుడు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నదిలో ఇరుక్కున్న ఇసుక ట్రాక్టర్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని మినగల్లు ఇసుక రీచ్ లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పెన్నా నదిలో ఇరుక్కుపోయింది.సోమశిల జలాశయం నుంచి సోమవారం రాత్రి పెన్నా నదికి నీరును అధికారులు విడుదల చేశారు. అదే సమయంలో పెన్నా నదిలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ కు లోడు చేస్తుండగా ఒక్కసారిగా నదిలోకి నీరు రావడంతో ట్రాక్టర్ నదిలో ఇరుక్కుపోగా డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం ఇసుక తరలించేందుకు ఎటువంటి అనుమతులు అధికారులు ఇవ్వకపోయినా అధికార పార్టీ నాయకుల అండతో సమయాలు కూడా పాటించకుండా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇకనైనా ఇలాంటి చర్యలకు పాల్పడొద్దని స్థానికులు కోరుతున్నారు.

నదిలో మునిగిపోయిన ట్రాక్టర్

పెన్నా పరివాహక ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు :సోమశిల జలాశయం నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో పెన్నా పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జాగ్రత్త చర్యల కోసం కోవూరు మండల తహశీల్దార్ సి.హెచ్. సుబ్బయ్య మంగళవారం నది పరివాహక గ్రామాలను పరిశీలించారు. తహశీల్దార్ సుబ్బయ్య పెన్నా నది ఒడ్డు ప్రాంతాలైన అనేక గ్రామాల్లో ప్రజలను కలుసుకుని పరిస్థితిని అంచనా వేశారు. నది నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున ఎవరూ నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని గ్రామస్తులను హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులను సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

పరిశీలిస్తున్న తహశీల్దార్

ఘనంగా ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-కోవూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుమ్మళ్లదిబ్బలో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల గొడుగులు పట్టుకుని ఆకారంలో నిలబడి ఓజోన్ పొర ప్రాధాన్యతను ప్రతిబింబించారు. అనంతరం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామ వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెట్ల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, కాలుష్య నివారణ వంటి సందేశాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేయడంతో గ్రామ ప్రజలు ఆకర్షితులయ్యారు.

'ఆర్ఎస్ఆర్'లో హెల్త్ క్యాంపు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో ఎన్ఎస్-ఎస్ విద్యార్థుల సహాయ సహకారాలతో నెల్లూరులో మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారి సౌజన్యంతో కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ నెల్లూరు వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు.

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి-కోవూరు: ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అంకితభావం చూపితే ప్రజల మన్ననలు ఎప్పుడూ పొందుతారని గూడూరు ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వేరే ప్రాంతాలకు బదిలీ అయి వెళ్లిన డాక్టర్ కె. భారతి, స్టాఫ్ నర్స్ సుమతి, సీనియర్ అసిస్టెంట్ మహేష్, ఆదిలక్ష్మమ్మలను సామాజిక ఆరోగ్య కేంద్రం సమావేశ మందిరంలో శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు.

ఉత్తమ టీచర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని నరసాపురం ప్రైమరీ మోడల్ పాఠశాలలో మండల ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీత ఉపాధ్యాయురాలు పరమేశ్వరమ్మకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కమిటీ చైర్మన్ సనుమూరు సురేఖ విచ్చేసి పరమేశ్వరమ్మను శాలువాతో సత్కరించారు.

చెత్త తరలింపులో అలసత్వం వద్దు

ప్రజాశక్తి-కోవూరు: జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో చెత్త తరలింపులో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు అలసత్వం లేకుండా సకాలంలో చెత్తను తరలించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పరిషత్ సీఈవో మోహన్‌రావు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు, తదితరులున్నారు.

నేడు స్వచ్ఛత ర్యాలీ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నేటి నుంచి అక్టోబర్ 2 వరకు జరుగే "స్వచ్ఛతహీ సేవ" కు సంబంధించి చేపట్టనున్న కార్యక్రమాల అమలు పై వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సమీక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం జరిగిన ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ నేడు ఉదయం 8 గంటలకు వి.ఆర్.సి కూడలి నుంచి గాంధీ బొమ్మవి.ఆర్.సి కూడలి వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. అక్టోబర్ 2వ తేదీ వరకు నగర వ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమాల గురించి హాజరైన అధికారులకు తెలిపారు..

నేటి నుంచి ప్రత్యేక వైద్య శిబిరాలు

ప్రజాశక్తి -గుడ్లూరు : :మండలంలో సచివాలయాల పరిధిలో మహిళల కోసం సెప్టెంబరు 17 బుధవారం నుంచి రెండు వారాలపాటు అక్టోబర్2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ ఎల్ సాయి ప్రియాంక మంగళవారం తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న శిబిరాలలో మహిళల ఆరోగ్య రక్షణ పై ప్రత్యేక వైద్య పరీక్షలు తోటి పోషకాహారం రక్తహీనత నివారణ మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. ఎఎన్ఎంలు పాల్గొన్నారు.